**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.09.2018.**

# సైబర్ నేరానికి పాల్పడిన కేసులో నైజీరియా చెందిన నకిలీ వీసాతో ఇండియాలో తిరుగుతున్న అంతర్ జాతీయ నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.25 వేలరు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.295/2018 సెక్షన్ 14, 14(బి) ఆఫ్ ది ఫార్నర్స్ యాక్ట్** 1946 కేసులో నిందితుడైన నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)పై ది.20.09.2018న 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.25,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జె.ఆర్.కె.హనీష్ గారు **క్రైం నెం.683/2017 సెక్షన్ 420 ఐ.పి.సి. 66 ఆఫ్ ఐ.టి యాక్ట్** కేసులో దర్యాప్తు చేస్తున్న సందర్భంలో పై నిందితుడు నకిలీ వీసాతో ఇండియాలో తిరుగుతూ పార్చున్ మురళీ మేనేజర్ అయిన సుజిత్ చామ్‌కుటి అను అతనిని ది.18.12.2017వ తేదిన పై నిందితులు ఫోన్ చేసి ఇంకంటాక్స్ అధికారులమని పరిచయం చేసుకుని ఆడిట్‌లో మీరు కొంత నగదును కట్టాలి అని చెప్పి ఫిర్యాదికి ఫోన్ ద్వారా తెలిపి మీ అకౌంట్ సెటిల్ చేస్తామని నమ్మ బలికి వారికి సంబందించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మెసేజ్ పెట్టడం జరిగింది. అంతట ఫిర్యాది వారికి అన్‌లైన్ ద్వారా రూ.4,50,000ను వారి ఎకౌంట్‌కు పంపడం జరిగిది. తరువాత వారికి ఫోన్ మరియు మెసేజ్‌లు చేయగా వారి నుండి సరైన సమాదాన రాకపోవడంతో పై నిందితులు మోసం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై కేసును దర్యాప్తు చేయు సమయంలో నిందితుడు నకిలీ వీసాతో ఇండియాలో నివసిస్తున్నట్లు వెల్లడి కావడంతో నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)ను అరెస్ట్ చేయగా శ్రీమతి సహేరా గారు చార్జిషీటును ఫైల్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)పై నేరం రుజువు కావడంతో 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.20.9.18న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.25,000 **జరిమానా విధిస్తూ తీర్పునివ్వగా, సదరు నిందితుడిని ఆర్డర్ 14 ఆఫ్ ది ఫార్నర్స్ ఆర్డర్ 1948 ప్రకారం నిందితుడు తనకు తాను కర్చు పెట్టుకుని గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కర్చులతో గాని నైజీరియన్‌లకు అప్పగించవలసినది తీర్పునివ్వడం జరిగింది.**

-- xx --